ఆర్.వెంకటాపూర్ జిల్లాకే ఆదర్శం

డీపీవోకు మొక్కను అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శి శ్యామల

రామాయంపేట, మే 27 : జిల్లాలోనే ఆర్. వెంకటాపూర్ గ్రామం ఆదర్శంగా ఉందని గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్న కార్యదర్శి శ్యామలను జిల్లా పంచాయతీరాజ్ అధికారి యాదయ్య అభినందించారు. సోమవారం రామాయంపేట మండలం ఆర్.వెంకటాపూర్ గ్రామంలోని హరితహారం, డంపింగ్‌యార్డు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. డీపీవోకు గ్రామ కార్యదర్శి శ్యామల డంపింగ్‌యార్డులోని కంపోస్టు ఎరువు, మొక్కను అందజేశారు. అనంతరం డీపీవో యాదయ్య మాట్లాడుతూ జిల్లాలోనే ఎక్కడా లేనివిధంగా ఆర్.వెంకటాపూర్‌లో ప్రజల కోసం అన్ని సౌకర్యాలను కల్పించడం, గ్రామస్తుల ప్రోద్బలంతో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న గ్రామం ఆదర్శంగా ఉందన్నారు. డీపీవో వెంట మండల పంచాయతీరాజ్ అధికారి గిరిజారాణి, గ్రామ కార్యదర్శి శ్యామల ఉన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్

శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్

మెదక్ మున్సిపాలిటీ, మే 27 : కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సత్వరంగా అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బుర్రి ప్రసాద్ డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ మెదక్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు సోమవారం జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు ఇచ్చిన హామీలను సైతం అమలు చేయాలన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం, కార్యదర్శి వర్గ సభ్యులు కే.మల్లేశం, నాయకులు నర్సమ్మ, మహేందర్‌రెడ్డి, నాగరాజు, సంతోశ్, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓటమి పాలైనా బుద్ధి రాలేదు..

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్, మే 27 : అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులకు ఇంకా బుద్ధి రాలేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నర్సాపూర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీమొద్దీన్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకులకు కౌంటరిచ్చారు. ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని విమర్శించే స్థాయి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్‌కు లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు వ్యతిగత విమర్శలు మానుకొని నైతిక విలువలతో కూడిన రాజకీయం చేయాలని మండిపడ్డారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని కబడ్దార్ అని హెచ్చరించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్యంగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు పంబల భిక్షపతి, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్‌కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం, కౌన్సిలర్ రాంచందర్, బీఆర్ఎస్ నాయకులు నాగరాజుగౌడ్, సూరారం నర్సింహులు, షేక్ హుస్సేన్, ఆం జనేయులు గౌడ్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

జడ్పీ సీఈవో ఎల్లయ్య

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

వెల్దుర్తి, మే 27 : మండలంలో జరుగుతున్న ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని జడ్పీ సీఈవో ఎల్లయ్య మండల అధికారును సూచించారు. సోమవారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎంపీడీవో కార్యాలయాన్ని డిప్యూటీ సీఈవో రంగాచార్యులుతో కలిసి సీఈవో ఎల్లయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని సూచించారు. సీఈవో వెంట ఇన్‌చార్జి ఎంపీడీవో విఘ్నేశ్వర్, సూపరిండెంట్ ఆనంద్, ఏపీవో రాజు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

నర్సాపూర్, మే 27 : సీసీ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నర్సాపూర్ మున్సిపల్ 10వ వార్డులో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఒకటవ వార్డు హనుమంతాపూర్‌లో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలిపోయిన వీధి దీపాల స్థానంలో నూతనంగా లైట్లు ఏర్పాటు చేయించారు. బీఆర్ఎస్ నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

నర్సాపూర్‌లో మాట్లాడుతున్న జిల్లా విద్యాధికారి రాధాకిషన్

నర్సాపూర్, మే 27 : ఆదర్శ పాఠశాలలో నిర్వహిస్తున్న సివిల్ పనులను జూన్ 5వ తేదీలోపు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ అధికారులను, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదర్శ పాఠశాలల సివిల్ వర్క్ పైన సమీక్షా సమావేశాన్ని జిల్లా విద్యాధికారి రాధాకిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని సూచించారు. పాఠశాలలో పనులను పూర్తి చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులదేనని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చానాయక్, పంచాయతీరాజ్ ఏఈ స్వామిదాస్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐదు ట్రాక్టర్లు పట్టివేత

చిన్నశంకరంపేట,మే 27 : అక్రమంగా చెరువులోని మట్టిని తరలిస్తున్న పొక్లెయిన్, ఐదు ట్రాక్టర్‌లను సీజ్ చేసినట్లు సోమవారం ఎస్సై నారాయణ తెలిపారు. కుమ్మరిపల్లికి చెందిన శేఖర్‌రెడ్డి పొలానికి చెరువులోని మట్టిని తరలిస్తుండగా, దాడులు చేసి పట్టుకొని రాణాకు తరలించనట్లు వివరించారు. సంకాపూర్‌కు చెందిన షాబొద్దీన్ యొక్క పొక్లెయిన్, ఖాజాపూర్‌కు చెందిన 5 ట్రాక్టర్‌లను సీజ్ చేశామన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఆర్థికసాయం

కొల్చారం, మే 27 : ఇటీవల కురిసిన గాలి వాన బీభత్సానికి మండల పరిధిలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన బాల సుగునమ్మ, చిన్నలచ్చిగారి దానయ్యల రేకుల ఇంటి పైకప్పులు కొట్టుకుపోయి, గోడలు ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తునుకుల పల్లి సంతోశ్ రావు కుటుంబాన్ని పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి నెలకి సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. వెంట స్థానిక నేతలు ఉన్నారు.

ప్రతిగింజా కొనుగోలు చేస్తాం

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొడిపల్లి : కూకుట్లపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొడిపల్లి, మే 27 : రైతులు ఆధైర్యపడవద్దని, చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. సోమవారం మండల పరిధిలోని కూకుట్లపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి, రైతులతో మాట్లాడారు. దళారులను నమ్మొద్దని, కొనుగోలు కేంద్రం లో అన్ని సౌకర్యం కల్పించామని ఆయన తెలిపారు. అనంతరం డీఆర్డీఏ శ్రీనివాసులు ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి బుజిరంపేట గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం మహిళా సంఘాలు స్కూల్ డ్రెస్సుల కుట్టు శిక్షణను తనిఖీ చేశారు.

అల్లాదుర్గంలో..

అల్లాదుర్గం, మే 27 : రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ హెచ్చరించారు. శంకరంపేట డివిజన్ పరిధిలోని అల్లాదుర్గం, శంకరంపేట,రేగోడ్,టేక్మాల్ మండలాల విత్తన డీలర్లకు మండల పరిధిలోని ముస్లాపూర్ రైతు వేదికలో నకిలీ విత్తనాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

నకిలీ విత్తనాలపై అవగాహన అవసరం

శివ్వంపేట, మే 27 : రైతులు నకిలీ విత్తనాలపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి లావణ్య అన్నారు. మండలంలోని రూప్లతండా, కొత్తపేట, సికిందాపూర్, బిజిలీపూర్, దొంతి గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో పాటించాల్సిన జాగ్రతలపై రైతులకు అవగాహన కల్పించారు.

గడువు ముగిసినవి కొనుగోలు చేయొద్దు

చేగుంట,మే 27 : గడువు ముగిసిన విత్తనాలను కొనుగోలు చేయొద్దని, విత్తన కొనుగోలుపై రైతులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని చేగుంట మండల వ్యవసాయ శాఖా అధికారి హరిప్రసాద్ అన్నారు. చేగుంట మండల పరిధిలోని ఉల్లితిమ్మాయిపల్లి, ఇబ్రహీంపూర్,బోనాల,కసాన్‌పల్లి తదితర గ్రామాల్లో రైతు సభలు నిర్వహించారు.

విత్తన కొనుగోళ్లపై అవగాహన సదస్సు

కొల్చారం, మే 27 : వ్యవసాయ అధికారి స్వేతాకుమారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని వరిగుంతం, సంగాయిపేట, అంసాన్‌పల్లి గ్రామాల రైతులకు విత్తన కొనుగోళ్లపై అవగాహన సదస్సు నిర్వహించారు.

కౌడిపల్లిలో..

కౌడిపల్లి, మే 27 : మేలు రకం విత్తనాలను కొనుగోలు చేసి, విధిగా రసీదులను పొందాలని మండల వ్యవసాయాధికారి స్వప్న జాదవ్ అన్నారు. మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట, సదాశివపల్లి, బూరుగడ్డ, బుజిరంపేట, మంతాయిపల్లి తండాలో రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

సేంద్రియ పద్ధతిలో

చిన్నశంకరంపేట, మే 27 : పంట మార్పిడితోనే రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్ సూచించారు. టి.మాందాపూర్, చందంపేట గ్రామాల్లోని రైతులకు విత్తనాల వినియోగంపై అవగాహన కల్పించారు.

లైసెన్సులు ఉన్న దుకాణాల్లోనే..

తూప్రాన్/మనోహరాబాద్, మే 27 : విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు జాగ్రత్తగా ఉండాలని, లైసెన్సులు ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలని తూప్రాన్ మండల వ్యవసాయాధికారి గంగమల్లు, మనోహరాబాద్ మండల వ్యవసాధికారి ప్రవంతి అన్నారు. రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తల'పై అవగాహన సదస్సు నిర్వహించారు.

సూచనలు పాటించాలి

రామాయంపేట, మే 27 : ఖరీఫ్‌లో పంటలు విత్తుకునే రైతులు వ్యవసాయ శాఖ సూచనలను కచ్చితంగా పాటించాలని రామాయంపేట డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వసంత సుగుణ అన్నారు. పంటలపై రైతులకు పలు సూచనలు సలహా లిచ్చారు.

నకిలీ విత్తనాలతో నష్టపోవద్దు

చిలిపిచెడ్, మే 27: వానకాలం సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు నకిలీ విత్తనాలను తీసుకొని నష్టపోవద్దని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి సూచించారు. రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

ఆందోళన వద్దు..

చిలిపిచెడ్, మే 27: రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంక్రమంగా ధాన్యం కొనుగోలు నిర్వాహించాలని తహసీల్దార్ ముసాద్దీక్ అన్నారు. మండలంలోని సోమక్కపేటలో పీఏసీఎస్ ద్వారా చిట్కుల్, గంగారంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలోన్ని ధాన్యం బస్తాలను పరిశీలించారు.

విత్తన కొనుగోలుపై అవగాహన

మెదక్ రూరల్, మే 27 : ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ఎరువుల దుకాణాల్లో విత్తనాలతో పాటు ఎరువులను తీసుకోవాలని మెదక్ వ్యవసాయ సహాయ సంచాలకులు విజయనిర్మల అన్నారు. మెదక్ మండలంలోని మాచవరంలో రైతులకు విత్తన కోనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

వెల్దుర్తిలో..

వెల్దుర్తి, మే 27 : రైతులు విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో సంబంధిత రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని వెల్దుర్తి వ్యవసాయ అధికారిణి రూన్సీ రైతులకు సూచించారు. యశ్వంతరావుపేట, ఆరెగూడెం, అందుగులపల్లి, బండపోసాన్‌పల్లి, హస్తాల్‌పూర్ గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించారు.

చిలిపిచెడ్‌లో..

చిలిపిచెడ్, మే 27 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. చిలిపిచెడ్ రైతు ఆగ్రో సేవా కేంద్రం, ఫర్టిలైజర్‌ను తనిఖీ చేసి విత్తనాల శాంపిల్స్‌ను పరిశీలించారు. ఏఈవో రమ్య, ఫర్టిలైజర్ యజమాని శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

చిన్నశంకరంపేట విత్తనాల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్

మూడంచెల భద్రత కల్పించాలి

సిద్దిపేట అర్బన్, మే 27 : లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రత కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ తెలిపారు. సోమవారం డిల్లీ నుంచి రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కౌంటింగ్ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కౌంటింగ్‌లో ప్రతి అంశాన్ని నిశితంగా పాటించాలని, అన్ని చర్యల్లో పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. కౌంటింగ్ కోసం తగినంత సంఖ్యలో కౌంటింగ్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ హాల్‌లోకి వీడియో కెమెరాలు, సెల్‌ఫోన్లు తీసుకురావడం నిషేధమన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌నుంచి కలెక్టర్ ఎం.మనుచౌదరి, అదనపు కలెక్టర్ గరీమాఅగ్రవాల్, ఆర్డీవోలు పాల్గొన్నారు.

నీటి విడుదల నిలిపివేయాలని ఆందోళన

హుస్నాబాద్, మే 27: హుస్నాబాద్ పట్టణ శివారులోని ఎల్లమ్మ చెరువు నుంచి నీటిని అక్రమంగా విడుదల చేస్తున్నారని, వెంటనే ఆపాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. సోమవారం ఎల్లమ్మ చెరువు వద్ద చేపల కాంట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా తూము తీసి చెరువులోని నీళ్లు బయటకు వదులుతున్నారనే సమాచారంతో కట్టవద్దకు చేరుకున్న రైతులు నీటి విడుదలను నిలిపివేయాలని సదరు కాంట్రాక్టరును కోరినా వినకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడని రైతులు తెలిపారు. నీటి పారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయగా చర్యలు తీసుకుంటామని చెప్పున్నారు తప్ప నీటి విడుదలను మాత్రం ఆపడం లేదని చెప్పారు. చేపలు పట్టుకునేందుకు కాంట్రాక్టర్ కుట్ర చేసి నీటిని మొత్తం బయటకు పంపాలని చూస్తున్నాడని ఆరోపించారు. వెంటనే అధికారులు నీటి విడుదలను నిలిపివేయకుంటే ఆయకట్టు రైతుల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని రైతులు ఆకుల హన్మయ్య, బొలిశెట్టి రాజు, ఆకుల శ్రీనివాస్, బొలిశెట్టి సమ్మయ్య, ఊడుగుల రాజేశ్వర్, గుర్రాల దిలీప్ తదితరులు హెచ్చరించారు. ఘటనపై నీటి పారుదల శాఖ ఈఈ రాములునాయక్‌ను వివరణ కోరగా కాంట్రాక్టర్ అనుమతి లేకుండానే చెరువులో జేసీబీతో గండికొట్టాడని, దీనిని వెంటనే పూడ్చివేయించి నీటి విడుదలను ఆపుతామని చెప్పారు.అనుమతి లేకుండా జేసీబీతో గండికొట్టించిన కాంట్రాక్టర్‌పై పీఎస్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

సూపర్ మార్కెట్‌లో చోరీ

నంగునూరు, మే 27 : అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు సూపర్ మార్కెట్‌లోకి దూరి రూ.5,53,000 నగదు అపహరించిన సంఘటన నంగునూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఈ మేరకు సోమవారం ఏసీపీ మధు, సీఐ శ్రీను, ఎస్సై భాస్కర్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సిద్దిపేట ఏసీపీ మధు తెలిపిన వివరాల ప్రకారం.. నంగునూరులో చామంతుల నరేశ్‌కు చెందిన పూర్ణ సూపర్ మార్కెట్‌లో ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు వెనుకాల నుంచి రేకును కట్ చేసి షాపులోకి దూరి రూ.5,53,000 నగదును ఎత్తుకెళ్లారు. ఉదయం వచ్చి చూసే సరికి షాపులోని బీరువా ఓపెన్ చూసి ఉండటంతో వెంటనే రాజగోపాల్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. షాపు యజమాని నరేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, మే 27 : అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని అదనపు ఎస్పీ మహేందర్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చి న అర్జీదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.

నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నిజాంపేట, మే 27 : బీఆర్ఎస్ రామాయంపేట పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజుపై పెట్రోల్‌తో దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్త నిందితుడు గణేశ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం నిజాంపేటలోని మండల బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు రాములు, అబ్దుల్‌ఆజీజ్ ఉన్నారు.

ఏటీఎం చోరీకియత్నం

తూప్రాన్, మే 27 : తప్రాన్ పట్టణంలోని కేశవ నగర్ కాలనీలో (సూర్య మెడికల్ వెనకాల) గల ఎస్‌బీఐ ఏటీఎంలోకి సోమవారం తెల్లవారజామున ఇద్దరు దుండగులు చొరబడి చోరీకి యత్నించారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది గమనించి శివ, గోపి అనే ఇద్దరు నిందుతులను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

తూప్రాన్, మే 27 : అప్పుల బాధతో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తూప్రాన్ పట్టణంలో జరిగింది. ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. తూప్రాన్ పట్టణానికి చెందిన చకిలం కృష్ణ (45) కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. సోమవారం గదిలో చీరతో ఫ్యానుకు ఉరేసుకున్నాడు. గమనించిన కుమారుడు కార్తిక్, చిన్నాన నాగరాజుతో కలిసి కిందికి దించి, కొన ఊపిరితో ఉన్న కృష్ణను తూప్రాన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందాడని తెలిపారు. మృతుడి కుమారుడు కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

అల్లాదుర్గం, మే 27 : గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గడ్డిపెద్దాపూర్ జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామానికి చెందిన మంగళి విజయ్ కుమార్ (22) మండలంలోని అప్పాజిపల్లిలో బంధువుల విందుకు హాజరై సోమవారం ఉదయం తిరిగి బయలుదేరాడు. ఈ క్రమంలో గడ్డిపెద్దాపూర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మోడ్రన్ దోభీఘాట్ నిర్మాణానికి వినతి

తూప్రాన్, మే 27 : తూప్రాన్ పట్టణంలోని సర్వే నెంబర్ 447లో 10 గుంటల్లో దోబీఘాట్ పాతబడిపోయి ఉండగా, మోడ్రన్ దోబీఘాట్ కోసం పక్కనే మరో 10 గుంటల స్థలాన్ని కేటాయించి, నిర్మించి ఇవ్వాలని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణకు తూప్రాన్ రజక సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు కొట్టముల ఉపేందర్, అంజయ్య, ధనరాజ్, యాదగిరి, కుమార్, వెంకటేశ్, ఎల్లం, శ్రీశైలం, మహంకాళి నర్సింహులు పాల్గొన్నారు.

జీలుగ విత్తనాల కోసం రైతుల అగచాట్లు

నర్సాపూర్,మే27 : నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు జీలుగ విత్తనాల కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుంది. వచ్చిన అరకొర విత్తనాలు సరిపోక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వ్యవసాయాధికారులు ఇచ్చిన టోకెన్లను తీసుకొని రోజుల తరబడి మందుల దుకాణాలకు పరుగులు పెట్టాల్సి వస్తుంది. తీరా చూస్తే మందుల దుకాణాల్లో విత్తనాలు లేకపోవడంతో నిరాశతో వెనుతిరుగాల్సి వస్తుంది. సోమవారం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, నారాయణపూర్, అచ్చంపేట్, లింగాపూర్ గ్రామాలకు చెందిన రైతులకు ఇదే పరిస్థితి ఎదురైంది. ప్రభుత్వం స్పందించి వెంటనే జీలుగ విత్తనాలను సరఫరా చేయాలని రైతులు భూమయ్య, దయానంద్ కోరారు.

విత్తన పరిశ్రమల తనిఖీ

మనోహరాబాద్, మే 27 : మనోహరాబాద్ మండలంలోని పలు విత్తన పరిశ్రమల్లో మండల వ్యవసాయాధికారిణి సోమవారం ప్రవంతి తనిఖీలు నిర్వహించారు. రైతులకు నాణ్యమైన మేలు రకం విత్తనాలు సరఫరా చేయాలని పరిశ్రమల యజమాన్యాలకు సూచించారు.

ధాన్యాన్ని త్వరగా తరలించండి ..

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతులు

చిలిపిచెడ్, మే 27 : ధాన్యాన్ని త్వరగా తరలించాలని చండూర్ గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం తహసీల్‌లో తహసీల్దార్‌కు చండూర్ గ్రామానికి చెందిన ధాన్యం సీరియల్ ప్రకారం పోవడం లేదని, రైతులకు సెంటర్‌లో తాగు నీరు,కాంటా పెట్టిన ధాన్యానికి టార్పాలన్లు ఇవ్వడం లేదని రైతులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అధికారులు స్పందించి ధాన్యాన్ని త్వరగా తరలించాలని కోరారు.

ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

పాపన్నపేట, మే 27 : ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయం వద్ద చెక్ డ్యాంలో చోటుచేసుకుంది. ఎస్సై నరేశ్ కథనం ప్రకారం.. మేడ్చల్ జిల్లా నిజాంపేటకు చెందిన చేరాల వేణుబాబు(30)ప్రైవేట్ ఉద్యోగి. ఆదివారం స్నేహితులతో కలిసి ఏడుపాయలకు వచ్చాడు. రాత్రి సమయంలో స్నానం చేసేందుకు ఆలయ సమీపంలోని చెక్ డ్యాంలో దిగారు. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీట మునిగాడు. అక్కడే ఉన్న స్నేహితులు గమనించి నీటిలో వెతికారు. స్థానికుల సాయంతో గాలించగా, మృతదేహం లభ్యమైంది. మృతుడి సోదరుడు కృష్ణ ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెదక్ మున్సిపాలిటీ/చేగుంట,మే 27 : జిల్లా కేంద్రం మెదక్‌లోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేబీజీవీ ప్రత్యేకాధికారి కవిత సోమవారం తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు ఉన్నాయన్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి 5వ తరగతి పూర్తి చేసుకున్న బాలికలు (మెదక్ మండలానికి చెందిన బాలికలు మాత్రమే) దరఖాస్తు చేసుకోవాలన్నారు. పదోతరగతిలో ఉత్తీర్ణత సాధించిన ఆసక్తిగల బాలికలు ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. చేగుంట కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీవాణి సోమవారం పేర్కొన్నారు. వివరాలకు రెడ్డిపల్లిలోని కాస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సంప్రదించాలని సూచించారు.

పరామర్శ..

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామా